చిట్టెం అరెస్టు అప్రజాస్వామికం

• బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్-167పై రాస్తారోకో

మక్తల్, నవంబర్ 27 : మాగనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు బాధపడుతుంటే వారిని పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని తెల్లవారుజామున 5 గంటలకు అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామికమని మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్ అన్నారు. చిట్టెం అరెస్టును ఖండిస్తూ బుధవారం ఉదయం 10గంటలకు ఎన్ హెచ్-167పై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ అయి విద్యార్థులు దవాఖాన పాలవుతున్నా సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలలపై దృష్టి సారించకుండా విద్యార్థులకు అండగా నిలుస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 48మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో కలుషితమైన ఆహారం తిని చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మాగనూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో వారం రోజుల్లోనే రెండుసార్లు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వికటించడం ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వ పనితీరు కనడుతున్నదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, మాజీ ఎంపీటీసీ మారుతిగౌడ్, నాయకులు గాల్‌రెడ్డి, అన్వర్ హుస్సేన్, జుట్ల శంకర్, రామలింగం, మన్నాన్, రాజు, జుట్ల సాగర్, సోమపాల్ గౌడ్, శివారెడ్డి, అశోక్ గౌడ్, ఆనంద్, సాధిక్ ఉన్నారు.

మక్తల్: జాతీయ రహదారిపై నిరసన చేపడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కృష్ణ పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన కృష్ణ ఎస్సై నవీద్

మాజీ ఎమ్మెల్యే చిట్టెంను విడుదల చేయాలి

ధన్వాడ నవంబర్ 27: మక్తల్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటరెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. మాగనూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కలిషిత ఆహారం తిని అస్వస్థతకు గురికాగా.. వారిని పరామర్శించడానికి మాజీ ఎమ్మెల్యే వెళ్తారనే ఉద్దేశంతో పోలీసులు ముందుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. చిట్టెంను విడుదల చేయకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, సుధీర్‌కుమార్‌రావు, చంద్రశేఖర్, టైలర్ శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్ ఉన్నారు.

పీడీఎస్‌యూ నాయకుల రాస్తారోకో

దామరగిద్ద, నవంబర్ 27: మాగనూరు ఘటనపై ప్రభుత్వమే బాధ్యత వహించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సాయికుమార్ అన్నారు. బుధవారం మాగనూర్ ఘటనను నిరసిస్తూ మండల కేంద్రంలో రాస్తారోకో చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ.. వారం వ్యవధిలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ అయి విద్యార్థులు అస్వస్థతకు గురైనా.. సరైన రీతిలో ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ఘటనకు ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీలను బాధ్యులను చేయడం దారుణమన్నారు. మాగనూరులో విద్యార్థి సంఘాలు నిరసనకు పోతే 144 సెక్షన్ విధించి ఆయా నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రమేశ్, రాజు, శ్రీకాంత్, ఆనంద్ పాల్గొన్నారు.

ఊట్కూరు బీఆర్ఎస్ నాయకుల ధర్నా

ఊట్కూర్, నవంబర్ 27 : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలో పోలీసులు మాజీ ఎమ్మెల్యేను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఊట్కూరులోని చెక్‌పోస్టు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, తరుణ్, ఒబేదుర్ రెహమాన్, గంగాధర్‌చారి, ఖాలిక్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

మాగనూరు, నవంబర్ 27 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కిరణ్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు, సీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

రాస్తారోకో చేస్తున్న నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న మక్తల్ పోలీసులు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

మాగనూర్/కృష్ణ, నవంబర్ 27 : విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ నేపథ్యంలో పరామర్శకు వెళ్తారని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు బుధవారం ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ నేత మధుసూదన్ రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శంకర్, అధ్యక్షుడు గిరి, కృష్ణారెడ్డి, శేఖర్, నరేశ్, సుల్తాన్, రాములు తదితరులు ఉన్నారు.

ధన్వాడలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దామరగిద్దలో రాస్తారోకో చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

పోలీసుల అదుపులో ఊట్కూర్ బీఆర్ఎస్ నాయకులు

సభ్యత్వ బీమాతో కార్యకర్తకు ధీమా

• బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

బీమా చెక్కును అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు ఎస్.ఆర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మరికల్, నవంబర్ 27: బీఆర్ఎస్ సభ్యత్వ బీమాతో కార్యకర్తలకు ధీమా అని జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మరికల్ మండలంలోని తీలేరుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఆవుల బాలరాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందాడు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసుకొన్నందున పార్టీ తరఫున రూ.2లక్షల చెక్కు మంజూరైంది. బుధవారం పేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాలరాజు భార్య శారదకు బీమా చెక్కును రాజేందర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గౌని సురేఖాహన్మిరెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రామకృష్ణ, నాయకులు అశోక్‌కుమార్, వీరబసంత్, కృష్ణారెడ్డి, తిరుపతయ్య, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ పండుగ

పోచమ్మ పండుగలో పాల్గొన్న మాజీమంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, నవంబర్ 27: మండలంలోని వల్లూరులో బుధవారం పోచమ్మ పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ రవినాయక్ గృహంలో నిర్వహించిన పోచమ్మ పండుగలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే గ్రామ దేవతల పండుగలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దీక్షా దివస్ ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే భూత్పూర్ మండలం పోతులమడుగుకు చెందిన కరుణాకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. కరుణాకర్‌రెడ్డి మంగళవారం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం పోతులమడుగుకు చేరుకున్న లక్ష్మారెడ్డి కరుణాకర్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

యువత ప్రశ్నించే ధోరణి అలవర్చుకోవాలి

• స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనర్, గ్లోబల్ స్పీకర్ వేముగంటి రమేశ్
• పీయూలో పీజీ, బీ-ఫార్మసీ విద్యార్థులకు పరిచయ ప్రోగ్రాం

జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పీయూ వీసీ, ప్రధాన వక్తలు, విభాగాల అధిపతులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 27: ప్రతి విద్యార్థి, యువత ప్రశ్నించే ధోరణి అలవర్చుకోవాలని ఎస్ఎంఈ, స్టార్టప్స్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనర్, గ్లోబల్ స్పీకర్ వేముగంటి రమేశ్ సూచించారు. పాలమూరు యూనివర్సిటీ పీజీ, బీ-ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవారం పీయూ పీజీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన పరిచయ (ఇండక్షన్) ప్రోగ్రాంకు ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. నిరంతర అభ్యాసనంతో జ్ఞానం పెంపొంది ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే మన భాషతో పాటు విదేశీ భాషను అనర్గళంగా నేర్చుకోవాలని సూచించారు.

ముఖ్యవక్త జేఎన్‌టీయూ అలూమ్నీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.ఎస్.విజయ్ మోహన్‌రావు మాట్లాడుతూ.. యూనివర్సిటీ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అవసరమన్నారు. అలూమ్నీ అసోసియేషన్ కీలకంగా ఉంటుందన్నారు. అంతకుముందు పీయూ వైస్ ఛాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కరికులం రూపకల్పన జరిగిందన్నారు. త్వరలో రెగ్యులర్ కోర్సుల తోపాటు నైపుణ్య, ఆధారిత ప్రత్యేక కోర్సులు ప్రవేశపెడుతామని, వివిధ సంస్థలు, కంపెనీలతో ఎంవోయూ కుదుర్చుకుని కోర్సు పూర్తికాగానే విద్యార్థికి ఉపాధి దొరికేలా చర్యలు చేపడామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీయూ రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప, డీన్ ప్రొఫెసర్ జయపాల్‌రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్, ఓఎస్డీ టూ వీసీ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు చంద్రకిరణ్, నూర్జహాన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణయ్య, వ్యాఖ్యాత భూమయ్య, వివిధ విభాగాల అధిపతులు, పీయూ పీఆర్వో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కురుమూర్తి జాతర

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 27: పేదల తిరుపతిగా పేరు గాంచిన కురుమూర్తి స్వామి జాతర కొనసాగుతున్నది. జాతరకు భక్తులు సాధారణంగా వచ్చి స్వామివారిని దర్శించుకుని వెళ్తున్నారు. రాబోయే అమావాస్య వరకు జాతర కొనసాగునుదని, దేవరకద్ర మండలం నార్లోనికుంట్ల, చిన్నరాజమూరు జాతర జరుగనున్న సందర్భంగా చిరు వ్యాపారాలను అక్కడికి తరలిస్తున్నారు. రాబోయే అమావాస్యకు భక్తులు భారీగా తరలి రానున్నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.

స్వామి సన్నిధిలో జిల్లా జడ్జిలు

కురుమూర్తి స్వామి వారి క్షేత్రాన్ని బుధవారం జిల్లా జడ్జి పాపిరెడ్డి, ఫ్యామిలీ కోర్టు జడ్జి శ్రీదేవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారి గోత్ర నామాలతో స్వామి వారికి ప్రత్యేక అర్చనలు చేయించి, వేదమంత్రాలతో ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఎస్సై శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కురుమూర్తిస్వామి సన్నిధిలో జిల్లా జడ్జిలు

నేటి నుంచి మూడురోజులపాటు రైతు పండుగ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 27: భూత్పూరు మండలం అమిస్తాపూర్‌లో 28నుంచి 30వరకు మూడు రోజులపాటు రైతు పండుగ నిర్వహించనున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి బుధవారం ప్రకటనలో తెలిపారు. రైతు పండగలో భాగంగా గురువారం మొదటి రోజు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రానున్నారని అన్నారు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు రాష్ట్ర అధికారులు, ఉమ్మడి జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

సీఎం సభాస్థలి పరిశీలన

భూత్పూర్, నవంబర్ 27: అమిస్తాపూర్ శివారులో ఈనెల 30న నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభాస్థలాన్ని ఐజీ సత్యనారాయణ, కలెక్టర్ విజయేందిరబోయి, ఎమ్మెల్యే జీఎమ్మార్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. రైతు సదస్సులో భాగంగా ఏర్పాటు చేయనున్న 150ప్రదర్శనల స్టాళ్లను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను సూచించారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

'ఇథనాల్' కంపెనీలను రద్దు చేయాలి

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 27: తెలంగాణ ప్రభుత్వం ఇథనాల్, ఫార్మా కంపెనీలను వెంటనే రద్దు చేయాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాల పేరుతో బహుళజాతి కంపెనీలు, దేశ విదేశాల కార్పొరేట్ పెట్టుబడుల ప్రయోజనాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీల పేరుతో రైతులు భూములు లాక్కొని వారిని నిర్వాసితులుగా మారుస్తున్నారని ఆరోపించారు. మౌలిక వసతుల లక్ష్యాలను గాలికి వదిలేసి, రైతాంగం, పర్యావరణాన్ని బలి తీసుకునేలా పనిచేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ధన్వాడ, దిలావర్‌పూర్‌లో ఇథనాల్ కంపెనీ నిర్మాణాలను ప్రోత్సహిస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇథనాల్ పాలసీని తీసుకొచ్చి రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తుందని పేర్కొన్నారు. లగచర్ల ఫార్మ కంపెనీలాగా గ్రామాల్లో మరో ఇరవైకిపైగా ఫార్మా కంపెనీలు రాబోతున్నాయని, ఇలాంటి కంపెనీలతో తెలంగాణలో పంటలు పండే భూములు కలుషితమై ప్రజలు రోగుల బారిన పడుతారని మండిపడ్డారు. పోలేపల్లి ఫార్మా కంపెనీ అనుభవంతో రైతులు రోడ్లపైకి వస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని కేంద్రం పాలసీకి, కార్పొరేట్లకు లొంగకుండా ఇథనాల్, ఫార్మా కంపెనీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

మక్తల్, నవంబర్ 27 : మక్తల్ కస్తూర్బా గాంధీ పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుడు నర్సింహారెడ్డి బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. భోజన వసతులు, బ్రేక్ ఫాస్ట్ ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం అందించాలని డీసీడీవో పద్మనళిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ మదన్మోహన్, నారాయణపేట డీఈవో అబ్దుల్ ఘని, ఎంఈవో అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలు అత్యంత సురక్షితం

నారాయణపేట టౌన్, నవంబర్ 27: దేశంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఈవీఎంలు అత్యంత సురక్షితమైనవిగా సుప్రీం కోర్టు తీర్పునిచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని పేర్కొంటూ మళ్లీ బ్యాలెట్ పేపర్లను అమల్లోకి తేవాలని కోరుతూ కొందరు వ్యక్తులు ఇటీవల సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని, పిల్‌ను పరిశీలించిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, పీబీ వరాలే పిటిషన్ కొట్టివేస్తూ తీర్పును వెలువరించారని తెలిపారు. ఓటర్లు ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘంపై నమ్మకంతో ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

మక్తల్, నవంబర్ 27 : ఈనెల 18వ తేదీన కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో మక్తల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు గోపాలం తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు బీహార్‌లోని బుద్ధగయలో నిర్వహించే జాతీయ స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో దివ్య, మహమ్మద్ పర్హానా పాల్గొంటున్నారు. జాతీయస్థాయిలో రాణించేందుకు కృషి చేసిన పీఈటీ దామోదర్‌ను అభినందించారు.

ఉషూ పోటీలకు..

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 27: జిల్లా కేంద్రానికి చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి సయ్యద్ అఖిల్ జాతీయ స్థాయి ఉషూ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల్ల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపగా.. డిసెంబర్ 1నుంచి 6వ తేదీవరకు పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో జరిగే జాతీయ స్థాయి ఉషూ పోటీల 48 కేజీల విభాగంలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా సయ్యద్ అఖిల్, కోచ్ సయ్యద్ అస్వక్‌ను బుధవారం ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్, ఉషూ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ షకీల్, ఉపాధ్యక్షుడు ఖాజా ఖాన్, తాజుద్దీన్, ఇలీయాస్ సన్మానించి అభినందించారు.

సన్మానం పొందుతున్న అఖిల్, అస్వక్

ఈపీఎఫ్‌వో అవగాహన శిబిరం విజయవంతం

నారాయణపేట, నవంబర్ 27: పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన ఈపీఎఫ్‌వో అవగాహన శిబిరం విజయవంతమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా నోడల్ అధికారి బబుల్నాథ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రతి నెల 27వ తేదీన ఈపీఎఫ్‌వో సంస్థ ద్వారా నిధి ఆప్కే నికత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈపీఎఫ్‌వో సంస్థ ద్వారా అందుతున్న పింఛన్లు, ఇన్సూరెన్స్ ఇతర పథకాలతో ఉద్యోగులు అందుకుంటున్న ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ అధికారులు సత్యశ్రీనివాస్, బిపన్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ రాధ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

హన్వాడ, నవంబర్ 27: గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తాసీల్దార్ కిష్టానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. కూరగాయాలు, బియ్యంతోపాటు వంటగది, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజూ భోజనం అందించాలన్నారు. విద్యార్థులు భోజనం చేసే ముందు భోజనం, కూరగాయలను పరిశీలించాలని తెలిపారు. భోజనంపై ఉపాధ్యాయులు జాగ్రతగా ఉండాలన్నారు. రాత్రిళ్లు విద్యార్థులను బయటకు వెళ్లనివ్వకూడదన్నారు. తాసీల్దార్ వెంట ఎంపీడీవో యశోదరమ్మ, డీటీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తాసీల్దార్

మరికల్ కేజీబీవీ తనిఖీ

మరికల్, నవంబర్ 27: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కేజీబీవీ పాఠశాలను తాసీల్దార్ జమీల్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, వంటగది పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గోపాల్‌రావు, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

ఏవీఆర్ తండాలో చోరీ

భూత్పూర్, నవంబర్ 27: మండలంలోని ఏవీఆర్(ఆల వెంకటేశ్వర్‌రెడ్డి)తండాలో మంగళవారం రాత్రి రెండు ఇండ్లల్లో చోరీ చోటుచేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం మాజీ సర్పంచ్ ఆంజనేయులు, రమావత్ బాలు, హూనమ్మ ఇంట్లో చోరీ చేసినట్లు పేర్కొన్నారు. రమావత్ బాలు ఇంట్లో రూ.10వేల నగదు, 5గ్రాముల బంగారు కమ్మలు, 15తులాల వెండి పూజాసామగ్రి, హూనమ్మ ఇంట్లో 5గ్రాముల కమ్మలు, రూ.లక్షా నగదు, పూజ సామగ్రి, 60తులాల వెండి కాళ్ల కడియాలను ఎత్తుకు పోయినట్లు పేర్కొన్నారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఇంట్లో చొరబడి బీర్వాలను పగుల గొట్టి దొంగిలించినట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

మరికల్‌లో హోంగార్డ్ ఇంటో..

మరికల్, నవంబర్ 27: మండల కేంద్రంలోని హోంగార్డు తిరుపతయ్య ఇంట్లో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తన బంధువుల ఇంట్లో కార్యక్రమానికి వెళ్లడంతో ఇంట్లో ఎవరూలేని సమయంలో దొంగలు రెండు తులాల బంగారం ఇరవై తులాల వెండిని దోచుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయమై మరికల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

జడ్చర్ల, నవంబర్ 27: మారుతున్న సమాజంలో బాల్య వివాహాలను అరికట్టే దిశగా యువకులు, విద్యావంతులు కృషిచేయాలని జడ్చర్ల న్యాయమూర్తి ముద్దసర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఉదయ మెమోరియల్ పాఠశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. అనంతరం బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రతిజ్ఞ చేయించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగయ్య, న్యాయవాదులు మాలిక్‌షాకీర్, రాములు, విశ్వేశ్వర్, సాహితీ, పాఠశాల ప్రిన్సిపాల్ వీణా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహ రహిత దేశాన్ని నిర్మిద్దాం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 27: దేశంలో 2030 నాటికి బాల్య వివాహ రహిత దేశాన్ని నిర్మిద్దామని వక్తలు పిలుపునిచ్చారు. రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు బాల్య వివాహాల నియంత్రణ చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు కార్తీక్, రవికుమార్‌యాదవ్, రవీందర్‌నాయక్, సుబ్రహ్మణ్యం, మల్లారెడ్డి, వెంకట్రాములు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి జరీనా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి కౌసర్ జహన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి నర్మదా, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యానేరం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 27: చిన్న వయస్సులో పెళ్లి చేయడం చట్టరీత్యానేరమని డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ హెడ్ పుట్టపాగ రఘుపతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మోడ్రన్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు, నియంత్రణ, బాలల హక్కులు, చట్టాలపై వివరించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దత్తు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

దామరగిద్ద, నవంబర్ 27: మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దామరగిద్ద రైతువేదికలో బుధవారం బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జయరాములు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శైలజ, డీసీపీవో తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Parvathapur Village కి చెందిన Sampangi Lokaiah S/o Sampangi Venkataiah, aged 47 years, Occ: Agriculture R/o H.No. C-222, Parvathapur Village, Ghanpur Mandal, Wanaparthy Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage)పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of non agriculture land in Sy.No.66/AA & 66/jg/2/1 extent 514.25 Sq.yards, situated within the limits of Kotha Molgara Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist.,
హద్దులు : East : Mahabubnagar to Srisailam Road, **West:** Galreddy factory, **North:** non agriculture land extent 484 Sq.yards of Boraveli Somasekhar Reddy Sy.No. 66/AA & 66/jg/2/1, **South:** non agriculture land of Kethavath Suresh an extent of 423.50 sq.yards in Sy.No.66/AA & 66/jg/2/1.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Simhagri కి చెందిన Kotla Narsimulu S/o K. Bhagavanthu, aged 49 years, Occ: Business, R/o H.No.1-9-103, Simhagiri, Mahabubnagar, **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage)పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of residential house bearing No.1-9-103 extent 130.44 Sq.yards, in Sy.No.996/AA, RCC roof ground floor plinth area 791 sq.fts., situated within the limits of Simhagiri, Mahabubnagar.
హద్దులు : East : 7 ft. common place, **West:** 15 ft. road, **North:** House of Ramalaxmamma and open place, **South:** 15ft. road.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kaverammapet కి చెందిన Mondi Chennakeshavulu S/o Late Yenumula Raghu @ Mondi Raghu, aged 35 years, Occ: Business, R/o H.No.14-103, Kaverammapet, Jadcherla Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower** Smt. Mondi Nagamma W/o Late Yenumula Raghu @ Mondi Raghu, aged 54 years, Occ: House hold R/o H.No.14-103, Kaverammapet, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Co-applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage)పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of open plot No.7E part, 8E part in Sy.No. 289 extent 201.44 Sq.yards, block No.5, situated within the limits of Jadcherla Village & Mandal, Mahabubnagar Dsit.
హద్దులు : East : Plot No.9E & 8E part of Venkataiah, **West:** Plot No.7E part remaining belongs to Yenumula Lavaiah, **North:** 40 ft. road, **South:** Land of Pakiraiah
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Marripudi కి చెందిన Smt. Gurijala Emelamma W/o Suresh, aged 40 years, Occ: House hold R/o H.No.6, SC Colony, Marripudi, Prakasham Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage)పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of open plot No.55 in Sy.No.314 extent 176 Sq.yards, situated within the limits of Palkonda, Mahabubnagar.
హద్దులు : East : 30 ft. road, **West:** Plot No.54, **North:** 22 ft. road **South:** Plot No.56 and 57.
K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

PUBLIC NOTICE

Date 27-11-2024

It is hereby noticed to the general public that Haneef S/o Mohammed Salam, resident of Rampur village of Koilkonda Mandal, Mahabubnagar District has lost his original registered document no.10508/2012 (link document) of his property i.e., plot no. 42, in sy no.930, extent 133.33 Sq.yards, situated at Mohammadia Colony-1, Bandameedipally, Mahabubnagar municipality through registered sale deed no.17710/2019, while he was traveling from Srinivasa Colony to Yenugonda on 25-11-2024 on his motor cycle on the way he found missing his original registered document (link documents). If the above said document is found in the possession of anybody or got any objections, rights or claims, they shall approach the undersigned within (7) days. If no such claims are received, deeming that there are no objections, rights or claims over the said property and the said deed is really lost and that any further subsequent claims / rights will not be entertained.

T. CHANDRA SHEKAR ADVOCATE
H.No.4-11-25, Ramnagar, I-TownPolice Station, Mahabubnagar. Cell No. 9396321776